# సత్యవాక్కు

# THE WORD OF TRUTH

క్రైస్తవ మాసపత్రిక

# రేడియో శ్రీలంక ద్వారా క్రీస్తు సంఘముల సువార్త ప్రసారములు

**తెలుగు — SATYA VANI**

ప్రతి ఆది, మంగళ, గురు, శుక్ర, శనివారాల్లో
మధ్యాహ్నం 2-30 ని॥లకు

**ఇంగ్లీషు — THE VOICE OF TRUTH**

| | |
|---|---|
| సోమవారము | 9-00 to 9-15 p.m. |
| బుధవారము | 9-30 to 9-45 a.m. |

**హిందీ — SATYA SUSAMACHAR**

| | |
|---|---|
| మంగళవారము<br>గురునారము<br>శుక్రవారము | 9-00 to 9-15 p.m. |
| ఆదివారము | 1-30 to 1-45 p.m. |

**తమిళం — SATYA VAZHI**

| | |
|---|---|
| మంగళవారము | 5-30 to 5-45 p.m. |
| గురువారము<br>శుక్రవారము | 6-45 to 7-00 p.m. |

**మళయాళం — THE VOICE OF TRUTH**

| | |
|---|---|
| మంగళవారము<br>శుక్రవారము | 3-45 to 4-00 p.m. |

ఈ కార్యక్రమములను అందరు వినండి. అందరికి విన్పించండి. తెలుగు, ఇంగ్లీషు భాషలలో లభ్యమగు ఉచిత బైబిలు కరస్పాండెన్సు కోర్సులలో చేరి ఒక క్రొత్త నిబంధనను ఉచితంగా పొందండి. ఈ రోజే మాకు వ్రాయండి :

రాజన్ ఎలక్ట్రిక్ ప్రెస్, కాకినాడ.

# సత్యవాక్కు

**THE WORD OF TRUTH**

**P.O. Box 80, KAKINADA, A.P. 533 001**

Editor:
**J. C. CHOATE**

Managing Editor:
**JOSHUA GOOTAM**

Pleading for Restoration of First Century Christianity

సంచిక **5** డిశంబరు **1986** సంపుటి **7**


## సంపాదకీయము

### ప్రభువు తన వారిని ఎరుగును

### *(The Lord Knoweth Them that are His)*

"అయినను దేవుని యొక్క స్థిరమైన పునాది నిలకడగా ఉన్నది- ప్రభువు తనవారిని ఎరుగును అనునదియు-ప్రభువు నామమును ఒప్పుకొను ప్రతివాడును దుర్నీతినుండి తొలగిపోవలెను అనునదియు దానికి ముద్రగా ఉన్నది" అని అపొస్తలుడైన పౌలు వ్రాసినాడు (2 తిమో 2 : 19).

ఈ వచనములో అనేకమైన గొప్ప సత్యములున్నప్పటికి "ప్రభువు తన వారిని ఎరుగును" అను భాగమును ప్రత్యేకముగా గమనించుము.

ఒకడు తనకుతానుగా సంఘములో చేరలేడని అనేక పర్యాయములు చెప్పబడినది. ఏల యనగా ఒకవ్యక్తి క్రీస్తు యొక్క చిత్తమును నెరవేర్చినాడో లేదో అది ఆయన మాత్రమే నిర్ణయించగలడు.

ఒకడు సరియైన ఉద్దేశ్యములు కలవాడై ఆయన చిత్తప్రకారము చేయువాడైతే ఆయన వానిని రక్షించి తన సంఘమునకు వానిని కలుపును. పెంతెకొస్తు దినమున కూడిన గొప్ప జనసమూహమునకు అపొస్తలులు సువార్త ప్రకటించిన తరువాత "అప్పుడు అతని వాక్యము అంగీకరించినవారు బాప్తిస్మము పొందిరి. ఆ దినమందు ఇంచుమించు మూడువేల మంది చేర్చబడిరి. వీరు అపొస్తలుల బోధయందును సహవాస మందును, రొట్టె విరచుట యందును ప్రార్థన చేయుటయందును ఎడతెగక యుండిరి" (అ.కా. 2:41,42). వారితో చేర్చబడిన వారిని గూర్చి "మరియు ప్రభువు రక్షణ పొందుచున్న వారిని అనుదినము వారితో చేర్చుచుండెను" అని చదువగలము.

క్రైస్తవులమని చెప్పుకొను ఒకవ్యక్తిగాని లేదా అనేకులైన వ్యక్తులుగాని ఒకడు సంఘ సభ్యుడవునో కాదో నిర్ణయింపలేరు. ఏలయనగా వారు ఒకవ్యక్తి యొక్క భౌతిక క్రియలను బట్టి యోచించుటే దీనికి హేతువని చెప్పవచ్చును. ఒకవ్యక్తి నమ్ముచున్నాడో లేదో, లేదా అతడు నిజముగా హృదయ పూర్వకముగా దేవునికి విధేయుడగుచున్నాడో లేదో వారు వాని యొక్క హృదయములోనికి చూడలేరు (రోమా 6 : 17,18). ఈ హేతువు చేతనే ఒకడు సంఘసభ్యుడుగా అంగీకరింపబడెనో లేదో తెలిసికొను అధికారమును ప్రభువు మానవులకు యివ్వలేదు. అయితే ప్రభువు హృదయములను పరిశీలించి సరియైన నిర్ణయము చేయగలడు (లూకా 16:15, అ.కా. 1:24).

అనేకులు నిజముగా ప్రభువుకు చెందనప్పటికి వారు దేవుని పిల్లలైన సంఘసభ్యులని మనము అంగీకరింపవలసి వచ్చుచున్నది. అట్టివారు భౌతికముగా ప్రభువుకు లోబడుట ఆయన చిత్తమును గైకొనుచున్నట్లు మనకు కన్పించుటవలన వారు సంఘమునకు చేర్చబడినారని గ్రహించి వారితో సహవాసము చేయుదుము. అయితే ప్రభువు తన

వారిని ఎరుగును. ఆయనకు చెందని వారిని కూడ ఆయన ఎరుగునని గమనింపుము.

అదే విధముగా పరలోకమందున్న మన తండ్రి ఆయన పిల్లల ప్రార్థనలు విని వారిపై దీవెనలు కుమ్మరించునపుడు ఆయనకు చెందిన వారిని గూర్చి ఎరిగిన వాడైయున్నాడు. ఒక తండ్రి తన పిల్లలు కానివారికి ఏ విధముగా జవాబు నీయడో అదే విధముగా మన పరలోకపు తండ్రి కూడ యున్నాడు. ఆయన గూడ ప్రజలందరిని జ్ఞాపకము చేసికొనడు. కాబట్టి ఆయన తన దీవెనలను వారిపై కుమ్మరింపక, వారి మనవులను ఆలకింపక యున్నాడు. తన వారి విన్నపములను విని వారిపై తన దీవెనలను కుమ్మరించుచున్నాడు. తన వారితో ఆయన యిట్లనుచున్నాడు: "ప్రభువు ముఖము కీడు చేయువారికి విరోధముగా ఉన్నది" (1 పేతు 3 : 12).

ఆయన పిల్లలను గూర్చి హెబ్రీ పత్రిక రచయిత యిట్లనుచున్నాడు; "నా కుమారుడా, ప్రభువు చేయు శిక్షను తృణీకరించకుము, ఆయన నిన్ను గద్దించినప్పుడు విసుగకుము. ప్రభువు తాను ప్రేమించువారిని శిక్షించి తాను స్వీకరించు ప్రతికుమారుని దండించును అని కుమారులతో సంభాషించినట్లు మీతో సంభాషించు ఆయన హెచ్చరికను మరచితిరి. శిక్షా ఫలము పొందుటకై మీరు సహించుచున్నారు; దేవుడు కుమారులనుగా మిమ్మును చూచుచున్నాడు. తండ్రి శిక్షింపని కుమారు డెవడు ? కుమారులైన వారందరు శిక్షలో పాలు పొందుచున్నారు, మీరు పొందని యెడల దుర్బీజులేగాని కుమారులు కారు. మరియు శరీరసంబంధమైన తండ్రులు మనకు శిక్షకులై యుండిరి. వారి యందు భయభక్తులు కలిగియుంటిమి, అట్లయితే ఆత్మలకు తండ్రియైన వానికి మరి యెక్కువగా లోబడి బ్రతుకవలెను గదా! వారు కొన్ని దినముల మట్టుకు తమ కిష్టము వచ్చినట్టు మనలను శిక్షించిరిగాని మనము తన పరిశుద్ధతలో పాలు పొందవలెనని మన మేలు

కొరకే ఆయన శిక్షించుచున్నాడు. మరియు ప్రస్తుతమందు సమస్త శిక్షయు దుఃఖకరముగా కనబడునే గాని సంతోషకరముగా కనబడదు. అయినను దానియందు అభ్యాసము కలిగిన వారికి అది నీతియను సమాధానకరమైన ఫలమిచ్చును" (హెబ్రీ 12 : 5-11).

శరీరసంబంధమైన తండ్రి తన పిల్లలు కాని వారిని సరియైన శిక్షణలో పెంచుటకు వారిని ఒకచోట కూర్చడు. అయితే అతడు తన పిల్లలను ప్రేమించుచున్నందున వారిని మాత్రమే సరియైన శిక్షణలో పెంచును. అందువలన తండ్రికి పిల్లలకు బాధ కలిగినప్పటికి అట్లు పెంచుట వారి యిరువురు మేలుకొరకే యని మనకు తెలియును. పరలోకమందున్న తండ్రి కూడ తనపిల్లల విషయములో యిదే విధముగా ప్రవర్తించుననునది సత్యము.

అయితే చివరకు ప్రభువుకు చెందిన వారు మరియు ప్రభువుకు చెందని వారియొక్క అంత మెట్లుండును? తన వారికోసము క్రీస్తు ఒకానొక దినమున ఖచ్చితముగా వచ్చునని మనకు చెప్పబడినది. స్వయముగా క్రీస్తు యిట్లు వాగ్దానము చేసినాడు, "మీ హృదయమును కలవరపడ నియ్యకుడి; దేవుని యందు విశ్వాసముంచుచున్నారు నా యందును విశ్వాసముంచుడి. నా తండ్రి యింట అనేక నివాసములు కలవు. లేని యెడల మీతో చెప్పుదును; మీకు స్థలము సిద్ధపరచ వెళ్లుచున్నాను. నేను వెళ్ళి మీకు స్థలము సిద్ధపరచిన యెడల నేనుండు స్థలములో మీరును ఉండులాగున మరల వచ్చి నాయొద్ద నుండుటకు మిమ్మును తీసికొని పోవుదును" (యోహా 14 : 1-3). ఆగొప్ప తీర్పు దినమును గూర్చిన దృశ్యమును వివరించుచు యేసు క్రీస్తు యిట్లను చున్నాడు. "ప్రభువా, ప్రభువా, అని నన్ను పిలుచు ప్రతివాడు పరలోక రాజ్యములో ప్రవేశింపడుగాని పరలోకమందున్న నా తండ్రి చిత్తప్రకారము చేయువాడే ప్రవేశించును. ఆ దినమందు అనేకులు నన్ను చూచి-ప్రభువా, ప్రభువా మేము నీ నామమున ప్రవచింపలేదా,

నీ నామమున దయ్యములను వెళ్ళగొట్టలేదా, నీ నామమున అనేక మైన అద్భుతములు చేయలేదా అని చెప్పుదురు. అప్పుడు నేను - మిమ్మును ఎన్నడును ఎరుగను; అక్రమము చేయువారలారా నా యొద్దనుండి పొండని వారితో చెప్పుదుననెను" (మత్త 7:21-23).

నా సహోదరులారా, స్నేహితులారా, ఈ జీవితములో నున్నప్పటివలె తీర్పుదినమున కూడ ప్రభువు తన వారిని ఎరుగును. ఆయనకు చెందని వారు, అవిశ్వాసులు, నీతిమంతులతో కలసి పరలోక రాజ్యమునకు వెళ్ళుటకు యోగ్యులు కారు. దుష్టుడు, అవిశ్వాసి, తన మంచితనమును మాత్రమే ఆశ్రయించినవాడు, ప్రభువుకు చెందిన వానివలె కపటముగా ప్రవర్తించువాడు, వీరందరు తిరస్కరింపబడి నిత్యనరకమునకు పంపివేయబడుదురు (మత్త 25 : 46).

మరి నీ సంగతి ఏమి ? నీవు నిజమైన, సత్యమైన, యథార్థమైన దేవుని కుమారుడవా ? హృదయ పూర్వకముగా నీవు ప్రభువును నమ్మి ఆయనకు విధేయుడవై తివా? (అ.కా. 8:37;38 రోమా6:17,18). ప్రభువుకు సమస్తము తెలియును, అయితే నీవు కూడ తెలిసికొనవలసి యున్నది. ప్రభువునకు విధేయుడవు కానిచో నీవు అట్లు చేయుటకు నీకు యింకను సమయము తరుణము గూడ కలదు. సంఘ సభ్యులమని చెప్పుకొను వారి! ఈ సవరణ లన్నియు అవసరమై యున్నవి. అయితే నీవు యింకను లోకములో నున్న అవిశ్వాసివై యుండి, నైతికముగా మంచివాడవై యుండి, క్రైస్తవ నామము ధరింపనివాడవు, ప్రభువుకు విధేయుడవు కానిచో నేడే నీవు ఆయన వలన రక్షింపబడి సంఘమునకు కలుపబడవలెనని నిన్ను ప్రోత్సహించుచున్నాము (మార్కు 16 : 16, మత్త 10:32, అ.కా. 2:38, 47).

నేను అనేకులు ప్రభువునకు చెందిన వారమని చెప్పుకొనుచు

లేఖనములలో మనము ఎన్నడు చదవని సంఘములలో సభ్యులుగా నుండి మానవనామములను ధరించుకొని దేవుని వాక్యమునకు వ్యతిరేకముగా నుండు క్రియలను చేయుచున్నారు. ప్రభువు వాక్యమును నీవు ఎట్లు గైకొనుచున్నావో జాగ్రత్త పరిశీలించుకొనుము. ఏల యనగా ఆవాక్యము వలననే మనము తీర్పు తీర్చబడుదుమని క్రీస్తు చెప్పియున్నాడు (యోహా 12 : 48). మానవులు ఏమి చెప్పినప్పటికి బోధించినప్పటికి ప్రభువు తన వారిని ఎరుగునను సంగతిని జ్ఞాపక ముంచుకొనుము.

---

## ఏది దుర్బోధ? ఏది సద్బోధ?

మరియు, అబద్ధ ప్రవక్తలు ప్రజలలో ఉండిరి. అటువలెనే అబద్ధ బోధకులుందురు (II పేతు 2:1).

ఇందుచేత సత్యమును నమ్మక, దుర్నీతి యందు అభిలాషగల వారందరు, శిక్షావిధి పొందుటకై, అబద్ధమును నమ్మునట్లు, మోసము చేయు శక్తిని దేవుడు వారి కనుగ్రహించుచున్నాడు (II థెస్స 2:11). ఈ అబద్ధ బోధకులు, తమ్మును కొనిన ప్రభువును విసర్జించుచు తమకు తామే శీఘ్రముగ నాశనము కలుగజేసికొనుచు, నాశనకరమగు భిన్నాభిప్రాయములను రహస్యముగా బోధింతురు. మరియు అనేకులు వారి పోకిరిచేష్టలు అనుసరించి నడుతురు. వీరిని బట్టి సత్యమార్గము దూషింపబడును (II పేతు 2:2).

ఈ దినములలో సద్బోధకు ప్రాధాన్యత లేదు. సత్యారాధన అంటే తెలియదు. ఓనాడు ఒక పరిసయ్యుడు ప్రభువు దగ్గరకు వచ్చి, బోధకుడా? మరియు సద్బోధకుడా ? యని సంబోధించెను. వాస్తవానికి యేసు బోధలన్నియు సద్బోధలే; ఈ నాటి బోధకులు దేవుని వాక్యానికి కొన్ని చేర్చి, కొన్ని తీసివేయుటద్వారా కలు

తము చేసి, దుర్బోధలు పల్కుచున్నారు. వారి గ్రంథము బైబిలే. వారు దానిని, మెల్లచూపుతో, గుడ్డిగ చదివి, ఆత్మీయ అంధత్వమును పొందుచున్నారు, వారు ఎచ్చటినుండి వచ్చిరో! వారి దుర్బోధలను కొంతవరకు పరిశీలింతము. జనులు హితబోధను సహింపక, దురద చెవులు గలవారై, తమ స్వకీయ దురాశలకు అనుకూలమైన బోధకులను తమ కొరకు పోగుచేసుకొనుచున్నారు. సత్యమునకు చెవినీయక, కల్పనా కథలవైపు తిరుగు కాలము వచ్చును (II తిమొ 4 : 3,4). వారు క్రీస్తు విరోధులు కడవరి కాలములో వత్తురు. వారు మనలోనుండి బయలువెడలిరి. గాని, మన సంబంధులుకారు (1 యోహా 2 : 18, 19).

కొందరైతే క్రీస్తు సంఘము లేఖనార్థమైనదని గ్రహించక (అ. కార్య. 20:28; మత్త 16:18, రోమ 16:16) పొరపడి, శరీరము సంఘమని గుర్తించ లేకపోవుచున్నారు. శరీరమొక్కటే, విశ్వాసమొక్కటే, బాప్తిస్మ మొక్కటే యని ఎఫెసీ 4 : 4,6లో పరిశుద్ధాత్ముడు బోధిస్తూయుండగా, ఈనాడు పెక్కుసంఘములు లెక్కకు 360 కి పైగానున్నవి. ఆలాగుననే, బాప్తిస్మములు లెక్కకు మించిన విశ్వాసములునున్నవి. మన మందరము ఒక్కటిగా కాక, విభజింపబడియున్నాము. ఆ కల్పిత సంఘ బోధకులు చేయుబోధలే, దుర్బోధలనవచ్చును, వారి నాశనమే వారి అంతము. మన ప్రభువైన యేసు క్రీస్తు అను తనకుమారుని సహవాసమునకు మనలను పిలిచిన దేవుడు నమ్మతగినవాడు (1 కొరిం 1 : 9). నిజముగ కొందరైతే, దానియేలు, సింగు, దాను గార్ల సహవాసమని మనుష్యుల పేర్లు చెప్పెదురు. అది అవివేకము మరికొందరు చిలుకరింపు, జెండా క్రింద దూరుట, మొదలగునవి బాప్తిస్మమని ఒప్పుకుంటున్నారు. అట్టివాటిని బోధించువారు, దుర్బోధకులే. బైబిలునందు దుర్బోధలు చేసినవారి జాబితా, కొంతవరకు పరిశీలించెదము.

దుర్బోధలు చేసినవారు :- 1) సర్పము హవ్వకు చేసినది దుర్బోధ
(ఆ. కాం. 3:1,5).
2) ఫరో మంత్రసానులకు బోధించినది దుర్బోధ (నిర్గ 1:15,16).
3) మిర్యాము, మోషే విషయము, సంఘమునకు చేసినది దుర్బో
(సంఖ్యా 12 :1, 5)
4) రిబ్కా తన కుమారుడైన యాకోబునకు బోధించినది దుర్బో
(ఆ.కా. 27 :5,10)
5) కోరహు, దాతాను, అబీరాములు, 250 మంది సభికులకు బోధించిన
దుర్బోధ (సంఖ్యా 16 : 1,4)
6) బేతేలులో యుండిన ముసలి ప్రవక్త యూదానుండి వచ్చిన దైవ
జనునకు బోధించినది దుర్బోధ (1 రాజు 13 : 18).
7) హేరోదు జ్ఞానులకు బోధించినది దుర్బోధ (మత్త 2 : 6,8).
8) యెజెబెలు, అహాబునకు చెప్పినది దుర్బోధ (1 రాజు 21 : 7,10)
9) ప్రధాన యాజకుడు కావలివారికి బోధించినది దుర్బోధ (మత్త
28 : 12,18).
10) పుట్టు గ్రుడ్డివాని కన్నులు ప్రభువువలన తెరువబడినపుడు, ప
సయ్యులు గ్రుడ్డివానికి చేసినది దుర్బోధ (యోహా 9 : 24).

ఆనాడు ఆది అపొస్తలులు స్థాపించిన సంఘం క్రీస్తు సంఘ వాగ్దానం చేయబడిన సంఘం గూర్చియు (దానియేలు 2:44) (యెష (రోమ 16 : 16) (అ.కార్య. 20:28) (మత్త 16 : 18), బాప్తి ముకు గూర్చియు (అ.కార్య. 2:38,8; 14,16, 10 : 47,48, 19 : 22 : 16, గలతి 3 : 27 రోమ 6 : 3) ఈనాటి బోధకులు మార్పు చే ఏదైనా పరవాలేదు అని బోధించే బోధ దుర్బోధ. విశ్వాసము గూర్చి ఒకటే విశ్వాసము (ఎఫెసీ 4:4,6) అని బైబిలు, బోధి ఈనాటి బోధకులు, విశ్వాసముంటే చాలు రక్షింపబడుదురనియు క్రీ మరలా భూమి మీద వెయ్యేండ్లు రాజ్యపాలన చేయుననియు, బోధిం

బోధకుల బోధ దుర్బోధ. అపొస్తలు లిచ్చిన సాక్ష్యము : ఏది చూచితిమో ఏది నిదానించి కనుగొంటిమో మా చేతులు వేటిని తాకి చూచెనో వాటిని తెలియ జేయుచున్నాము (1 యోహా 1 : 1) ఆ సాక్ష్యమును విడిచి ఒక మానవుడు స్వప్నము, దర్శనములను చూచి నేను దేవుని చూచితిని, దేవుడు నాతో మాట్లాడెనను చెప్పు సాక్ష్యములు దుర్బోధ.

సోదరుడా ! సోదరీ ! అపొస్తలుల బోధలన్నియు సద్బోధలు. వాక్యాధారములేని బోధలన్నియు దుర్బోధలు. గమనించి సమీపమందున్న క్రీస్తు సంఘమును దర్శించి సత్యం గ్రహించి, సద్బోధలు చేయండి. సత్యం విన్పించండి. దుర్బోధలు మానండి.

—ఎ. ఇశ్రాయేలు రాజు, కాకినాడ.

---

## కేవలము నీ వెందుకు క్రైస్తవునిగా నుండలేవు ?

### ( *Why not be Just a christian* )

అంతియొకయలో శిష్యులు మొదట క్రైస్తవులనబడిరి(అ.కా. 11:26).

పరిచయము :- ఇటీవల కాలములో అమెరికా దేశమందుగల నొక పత్రికలో వ్రాయబడిన వ్యాసము ప్రకారము నేడు 1200 మత శాఖలు గలవని తెలియుచున్నది. ఈ క్రైస్తవ మతశాఖలలో అనేక మంది వింతైన మూఢ నమ్మకాలలో జీవించుచుండుట బహు ఆశ్చర్యము, ఇట్టి అనేక విరుద్ధమైన సిద్ధాంతములను మతశాఖలవారు ప్రకటించుచున్నందున నేడు నిజముగా క్రైస్తవులు కాగోరు వారికి "తాము దేనిని నమ్మవలెనో, ఏ సంఘము నిజమైన సంఘమో" తెలిసి కొనుట బహు కష్టముగానున్నది. ఒక సంఘము మరియొక సంఘ

మంత మంచిదా ? అయినచో నేను ఏ సంఘములో సభ్యుడుగా నుండ గలను ? అనేకులు క్రైస్తవ్యమునుండి తొలగిపోవునంతగా ఈ మత ప్రపంచము విభజింపబడినది. ఇట్టి మతశాఖలవలన ప్రపంచములో క్రైస్తవ్యము యొక్క శక్తి, సద్విషయములకొరకు అది కనుపరచు ఆశక్తి క్షీణించుచున్నది. ఇందువలన మతశాఖలలోగల అనేక గ్రూపులలో అసూయ, ఈర్ష్య, ద్వేషములు జనించినవి. ఇట్టి భయంకర తత్వమువలన అనేక మిలియన్ల కొలది క్రైస్తవులు క్రైస్తవ్యము నుండి తొలగిపోవుచున్నారు.

ఇట్టి పరిస్థితి ఇంతకు మునుపు ఉత్పన్నము కాని యొక తీవ్ర మైన ప్రశ్న అడుగుటకు దారితీయును. అది ఏమనగా "కేవలము నీ వెందుకు క్రైస్తవునిగా నుండలేవు" ? మతశాఖల తత్వము యొక్క సంకుచిత స్వభావముచే అణగ ద్రొక్కబడక "నీవు కేవలము ఎందుకు క్రీస్తు అనుచరునిగా నుండలేవు ! నీవు అఙ్గీకృత క్రైస్తవునిగా నుండుట తప్పనిసరియా ? గాని క్రైస్తవునిగా నుండుట సాధ్యమే ! మతశాఖల తత్వముకాని క్రైస్తవ్యము అభిలషణీయమైనది. అది యొక కల్ల కలగాదు.

అయినచో నేటి మత ప్రపంచములోగల ఈ శాఖలన్నియు ఎచ్చటనుండి ఉద్భవించినవి ? మనమెందుకు యిట్లు విభజింపబడితిమి! ఇట్టి స్థితి దేవునికి ప్రీతికరమా ? క్రీస్తు అనుచరులందరు ఏకీభవించుట సాధ్యమా ? అన్నిటికి పైగా మనము నిజమైన దేవుని సేవించుటకు వెదకిన కొలది కేవలము 'క్రైస్తవునిగా' నుండుట ఎట్లు అను విషయమును లేఖనముల ద్వారా సంగ్రహింపవలసియున్నది.

## నూతన నిబంధన కాలములో ఒకే ఒక సంఘమున్నది

ఈ కాలములో పరిస్థితిని అపొస్తలుడైన పౌలు యిట్లు వివరించుచున్నాడు. "శరీర మొక్కటే, ఆత్మయు ఒక్కటే; ఆ ప్రకారమే మీ

పిలుపు విషయమై యొక్కటే నిరీక్షణ యందుండుటకు పిలువబడితిరి. ప్రభువు ఒక్కడే, విశ్వాస మొక్కటే, బాప్తిస్మ మొక్కటే, అందరికి తండ్రియైన దేవుడు ఒక్కడే, ఆయన అందరికి పైగా ఉన్నవాడై అందరిలోను వ్యాపించి అందరిలో ఉన్నాడు" (ఎఫెసీ 4 : 4-6). శరీర మొక్కటే అనగా సంఘము మొక్కటే యని పౌలు యొక్క భావమై యున్నది (ఎఫెసీ 1 : 22-23). ఆ సంఘములో సభ్యులు కేవలము "క్రైస్తవులుగా" నూతన నిబంధనలో పిలువబడిరి (కార్య 11 : 26). తన ప్రజలందరు ఐక్యముగా నుండవలెనని యేసు కాంక్షించెను. సంఘ మును గూర్చి ఆయన మాటలాడుచు నేను నా సంఘమును కట్టుదు నని వాగ్దానము చేసెను (మత్త 16 : 18). తండ్రీ నీయందు నేనును, నాయందు నీవును ఏకమై యున్నలాగున, వారును మనయందు ఏక ముగా నుండవలెనని ... ..." (యోహా 17 : 21). సంఘమైన తన శరీరము ద్వారా మనలను ఆయన తండ్రితో సమాధాన పరచెనని ఎఫెసీ 2 : 13-16లో గమనింపుము. దైవావేశ పరులైన నూతన నిబంధన గ్రంథకర్తలు ఇట్టి "విభజనలను" చాలా కఠినమైన పదము లతో ఖండించినట్లు విశదమగుచున్నది. పౌలు యిట్లనుచున్నాడు, "సహోదరులారా, మీరందరు ఏకభావముతో మాటలాడవలెననియు, మీలో కక్షలు లేక, యేక మనస్సుతోను ఏక తాత్పర్యముతోను, మీరు సన్నద్ధులై యుండవలెననియు, మన ప్రభువైన యేసుక్రీస్తు పేరట మిమ్మును వేడుకొనుచున్నాను" ( I కొరి 1 : 10). ఇట్టి విభ జనలు శరీర కార్యములని దేవుని వాక్యము వాటిని ఖండించుచున్నది (గల 5 : 20). ఇట్టివి నాశనకరమగు భిన్నాభిప్రాయములని II పేతు 2 : 1-2 లో వ్రాయబడియున్నది.

గనుక నూతన నిబంధన సంఘము యొక్క ఏకత్వమును గూర్చి నొక్కి వక్కాణించుచున్నది;

1. సంఘమొక్కటే అయినచో, నేటి మతశాఖలన్నియు దేవుని వాక్యముచే ఖండింపబడుచున్నవి !

2. సంఘ మొక్కటే అయినచో ఒక సంఘము మరియొక సంఘమంత మంచిది కాదని అర్థమగుచున్నది.

3. సంఘ మొక్కటే అయినచో, ప్రతివాడు తన కిష్టమైన సంఘములో చేరవచ్చుననెడి తప్పుడు సలహా లిచ్చువారు ప్రజలను ఘోరముగా తప్పుదారి పట్టించువారు లేదా పూర్తిగా దేవుని చిత్తమునకు లోబడని వారైనను అయియుండవచ్చును.

4. సంఘ మొక్కటే అయినచో మిగిలిన మతశాఖలన్నియు సత్యమునకు విరుద్ధములని తెలియుచున్నది.

5) సంఘ మొక్కటే అయినచో స్త్రీ పురుషు లిరువురు ఆ సంఘ సభ్యులుగా నుండుట తప్పనిసరి.

కాబట్టి మనలో ఏవిధమైన మత్తతలు విమతములు లేకుండ ప్రేమపూర్వకమైన ఆత్మతో మతశాఖల తత్వముకానిది, దేవుని చిత్తము నెరవేర్చు స్త్రీ పురుషు లిరువురకు యేసుక్రీస్తు కేంద్ర స్థానముగ నున్నదైన దేవుని గ్రంథము చూపించు సంఘపరమును ఆసక్తితో పరిశీలించుదము.

మతశాఖల తత్వము - వాటి అభివృద్ధి :- చరిత్రలో గొప్ప విశ్వాసభ్రష్టత్వము లేదా విశ్వాసము నుండి తొలగిపోవుటే నేటి మతశాఖలకు పునాది యని మనకు తెలియుచున్నది. నూతన నిబంధన కాలములో గూడ కొందరు సంఘమును విభజించుటకు యత్నించిరి. అపొస్తలులు దైవావేశపరులైన నూతన నిబంధన గ్రంథకర్తలుకూ వేరొక సువార్తను గూర్చి హెచ్చరించిరి (గలతి 1:6-9; II పేతు 2:1-2). II థెస్స 2:3 లో పౌలు యిట్లు చెప్పుచున్నాడు. అపొస్తలుల కాలము తరువాత నూతన నిబంధన క్రైస్తవ్యములో "విశ్వాస భ్రష్టత్వము" సంభవించును. ఏలయనగా మానవులు చంచల మనస్కులై సత్యము నుండి తొలగిపోవుదురు. దీనినే "విశ్వా

భ్రష్టత్వమని" పౌలు పిలిచెను. గ్రీకుభాషలో "విశ్వాస భ్రష్టత్వము" అను మాటకు అపొస్టసియా (APOSTASIA) అను పదము ఉపయోగించబడినది. దాని అర్థము - పడిపోవుట, తిరుగబడుట, విశ్వాస భ్రష్టులగుట. మరియొక సందర్భములో పౌలు ఎఫెసులోగల నూతన నిబంధన సంఘమును యిట్లు హెచ్చరించెను. "నేను వెడలిపోయిన తరువాత క్రూరమైన తోడేళ్ళు మీలో ప్రవేశించునని నేనెరుగుదును. వారు మందను కనికరింపరు. మరియు శిష్యులను తమ వెంట ఈడ్చుకొని పోవలెనని వంకరమాటలు పలుకు మనుష్యులు మీలోనే బయలు దేరుదురు" (అ.కా. 20:28-30).

నూతన నిబంధన నుండి నెమ్మది నెమ్మదిగా తొలగిపోవుటకు యించుమించు రెండు శతాబ్దములు పట్టినదని చెప్పవచ్చును. 100 A.D. నుండి సుమారుగా 300 A.D. వరకు ఈ తొలగిపోవుట సంభవించినది. ఈ కాలములో ఒక ప్రాంతము తరువాత మరియొక ప్రాంతములోగల నూతన నిబంధన సంఘముల పరిపాలన, ఆరాధనా విధానములలో మార్పులు సంభవించినవి. ఈ కాలములలో ఈ క్రింది విధములైన మార్పులను మనము గమనింపగలము.

1. నూతన నిబంధనకాలములోని స్వయం పాలక సంఘములు నెమ్మదిగా దిగజారుచు వారసత్వపు బిషప్పులు, ఆర్చిబిషప్పులు మరియు ఏడవ శతాబ్దము నుండి పోపు పరిపాలన యను నవి సంభవించినవి.

2. మానవ సిద్ధాంతములు దేవుని వాక్యము కంటె అధికముగా హెచ్చింపబడినవి.

3. సూక్ష్మముగా భక్తితోకూడిన నూతన నిబంధన ఆరాధనలో జపము చేయుట, లాటిన్ భాషలో పూజలు చేయుట, చెక్కబడిన రూపములకు మ్రొక్కుట, వాయిద్య సంగీతములు మున్నగు అంశములెన్నో ప్రవేశపెట్టబడినవి.

4. సంఘసభ్యులుగా నుండుటకు శిశుబాప్తిస్మములు యిచ్చుట, ముంచుటకు బదులు చిలకరింపు కుమ్మరింపులను ప్రవేశపెట్టుట జరిగినది. ఈ క్రింది సంవత్సరములలో విశ్వాసభ్రష్టత్వము ఎట్లు సంభవించెనో పరిశీలింతము.

1. 150 క్రీ॥ శ॥లో భిషప్పు ఏకచక్రాధిపత్యము.
2. 251 క్రీ॥ శ॥లో మొట్టమొదటిసారిగా బాప్తిస్మము ముంచుటకు బదులుగా కుమ్మరింపు ప్రవేశపెట్టబడుట.
3. 405 క్రీ॥ శ॥లో విగ్రహములు ప్రవేశపెట్టబడుట.
4. 607 క్రీ॥ శ॥లో మొట్టమొదటి పోపు పరిపాలన.
5. 666 క్రీ॥ శ॥లో సంఘ ఆరాధనలో మొదటిసారిగా వాయిద్యముల నుపయోగించిన దృష్టాంతము.
6. 800 క్రీ॥ శ॥లో సంఘపరిపాలన - ప్రభుత్వ పరిపాలనతో కలపివేయుట.
7. 1054 క్రీ॥ శ॥లో సంఘము గ్రీకు కేథలిక్కులుగను రోమను కేథలిక్కులుగను విడిపోవుట.

శతాబ్దములు గడుచుచున్నకొలది నూతన నిబంధన క్రైస్తవ్యము నుండి తొలగిపోయి విశ్వాసభ్రష్టులగుచు భౌతికమైనటువంటి అవినీతితో నిండిపోయి నిజమైన క్రైస్తవ్యమును పాతిపెట్టిరి. అయితే 16 శతాబ్దములో ఇట్టి దుర్వినియోగము లన్నిటిని సరిచేయుటకు జరిగిన ప్రయత్నమే దిద్దుబాటు లేక మతసంస్కరణోద్యమము. జాన్ విక్లిఫ్, జాన్ హాస్, జెరోమ్ వంటి ప్రముఖవ్యక్తులు ఆదర్శవంతమైన నూతన నిబంధన పద్ధతులను తిరిగి అవలంబించుటకు మార్గమును సుగమము చేసిరి. సంఘము అవినీతితో నిండియున్నదని చెప్పుటవలన వారి ప్రాణములకు ముప్పువాటిల్లినది. మనము నిజమైన నూతన నిబంధనా

పద్ధతినుండి తొలగిపోతిమని వారు చెప్పుచు వారు ఒంటరిగా నాటి మత నాయకులకు ప్రభుత్వనాయకులకు వ్యతిరేకముగా వాదించిరి. అదే కాలములో మార్టిను లూథరు "ప్రతివ్యక్తి లేఖనములను మానక చదువవలెనని" నొక్కి వక్కాణించుచు అందుకు మతాధికారము ఎట్టి విధముగాను అభ్యంతర పెట్టరాదని సూచించెను. జ్వింగ్లి, జాన్ కాల్విన్, జాన్‌నాక్స వంటి ప్రముఖులు లూథరును అనుసరించుచు అనేక శతాబ్దములనుండి పాతిపెట్టబడిన సంఘమును త్రవ్వుటకు పూనుకొనిరి. అటు తరువాత నేడు క్రైస్తవులు ఆచరించుచున్న జీవములేని అనేక క్రియలను జాన్ వెస్లి ప్రవేశపెట్టుటకు ప్రయత్నించినాడు.

నిజానికి వీరందరు ప్రముఖవ్యక్తులే. వీరికి మనము ఎంతగానో ఋణపడి యున్నామనుట నిస్సందేహము. విశ్వాస భ్రష్టత్వమను కటిక చీకటి పై వారు ప్రయాసతో కాంతి రేఖలను ప్రసరింపజేసిరి. అయితే అచ్చటనుండి వారు ఇంకను ముందుకు సాగిపోయి ఆ చీకటి నంతటిని పారద్రోలక పోవుట అత్యంత విషాదాంతకరమైన సంగతి. వారి యొక్క అంతిమదశలో మతశాఖల విస్తరణములను జారవిడచిరి. అయితే క్రొత్తసంఘములను స్థాపింపవలెననెడి ఆలోచన వీరికి లేకుండుట ముదావహము. మత విభజనకొరకు వారు ఎన్నడును ప్రయాసపడలేదు. అయితే దురదృష్టవశాత్తు వారి అనుచరులు క్రీస్తుపై వారి యొక్క దృష్టిని మరల్చుటకు బదులు వీరిపైననే తమ దృష్టిని నిలిపిరి. నాటి నుండి నేటివరకు ఒక మతశాఖ మరియొక మతశాఖను గ్రుడ్డిగా అనుకరించుచు క్రైస్తవ్యము యింకను అనేక ముక్కలగుటకు దోహదము చేసినది. ఫలితముగా లూథరు బోధలు లూథరు సంఘమునకే పరిమితమైనవి. జాన్‌కాల్విన్ సిద్ధాంతములు బాప్టిస్టులకు మూల సిద్ధాంతములైనవి. జాన్‌నాక్స ప్రెస్బిటేరియన్ సంఘమును స్థాపించినాడు. జాన్ వెస్లి మెథడిస్టు సంఘమును స్థాపించినాడు. ఇంగ్లండులో నెలకొనిన మత సంస్కరణోద్యమమువలన ఎపిస్కోపల్ (ఆంగ్లికన్) సంఘము స్థాపింప

ఉడినది. సంవత్సరములు గడచిన కొలది మతశాఖలు ముక్కలు ముక్కలై చివరకు నేడు 1200 లకు పైగా సంఘములను అమెరికా నందు చూడగలము. సంస్కరణోద్యమము ఎక్కువ కాలము కొనసాగింపబడనందున అది అపజయ మొందినదని చెప్పవచ్చును.

## పునరుద్ధరణ ఉద్యమము

19వ శతాబ్దపు ప్రారంభములో అమెరికా దేశమునందు యొక గొప్ప ఉద్యమము అధిక ప్రాధాన్యతను సంతరించుకొనినది. మత శాఖల తత్వమువలన కలిగిన విభజన విధానము, కక్షలు, చేదైన అనుభవములవలన అనేక మంది భ్రమలకు లోనగుచు నిరాశ జనకముగా నుండిన యట్టిస్థితిలో నుండిన వారి మస్తిష్కములలో ఉదయించిన బద్యమమే ఈ పునరుద్ధరణోద్యమము, ఈ సమస్యలన్నియు మరియొక మతశాఖను ఏర్పరుచుటవలన సమసిపోవను సంగతిని వారు గ్రహించిరి. అయితే ఈ మతశాఖలను తిరస్కరించుట ద్వారా తిరిగి నూతన నిబంధన క్రైస్తవ్యమును పునరుద్ధరించుటయే పరిష్కారమని తలపోసిరి. మొదటి శతాబ్దపు సంఘమును దాని మహిమతోను పవిత్రతతోను పునరుద్ధరించుటయే వర్జీనియా, కెంటకీ, ఓహియో, పెన్సిల్వేనియా మున్నగు రాష్ట్ర సరిహద్దులలో నొక దావానమువలె వ్యాపించినది.

ఈ ఉద్యమ నాయకులందరు అనేక మతశాఖలనుండి వచ్చిన వారే. మెథడిస్టు, ప్రెస్బిటేరియన్, బాప్టిస్టు, ఎపిస్కోపల్ సంఘముల నుండి వచ్చిన ఈ నాయకుల ఆయా మతశాఖల మధ్యగల తారతమ్యము లను విడిచిపెట్టి నూతన నిబంధన క్రైస్తవ్యమును పునరుద్ధరించుటకు ప్రారంభించిరి.

ఈ నాయకులలో ప్రధముడు జేమ్స్ కెల్లీ అను ఉత్తర కరోలినా రాష్ట్రమునకు చెందిన మెథడిస్టు బోధకుడు. అతడు 1793 లో మెథడిస్టు సంఘమును విడచి నూతన నిబంధన క్రైస్తవ్యమును పున

రుద్ధరించుటకు ప్రియాసపడెను. అయిదువందలకుపైగా క్రైస్తవులు అతనితో ఏకీభవించి విశ్వాసులకు "క్రైస్తవుడు" అను నామము తప్ప ఏపేరును ఉండరాదనియు, సంఘమునకు బైబిలు మాత్రమే విశ్వాస ప్రమాణ గ్రంథముగా నుండవలెనని చాటిచెప్పిరి.

ఇంగ్లాండునందు 1801 లో ఇద్దరు బాప్టిస్టు బోధకులగు ఎలియాస్ స్మిత్, అబ్నేరుజోన్స్ అనువారు మత విభేదములు, వాటి విశ్వాస ప్రమాణగ్రంథముల వలన బహుగా కలతచెంది వాటినన్నిటిని వదలి వేసి నూతన నిబంధన క్రైస్తవ్య పునరుద్ధరణకు పాటుపడిరి.

కెంటకీ రాష్ట్రమునందు బార్టన్‌స్టోన్ అను ప్రెస్బిటేరియన్ బోధకుడు మరియొక ఆరుగురు బోధకులతో కలసి బైబిలు ఒక్కటే విశ్వాస ప్రమాణగ్రంథమని విశ్వాసులు క్రైస్తవులని మాత్రమే పిలువబడవలెనని బోధించిరి. చివరకు ఇతడు అనేక వేలమంది మతశాఖలను విడచి వచ్చుటకు కారకుడైనాడు.

పునరుద్ధరణ ఉద్యమములో ప్రముఖులైన ఇరువురు తండ్రి కొడుకులు థామస్ కేంబెల్, అలెగ్జాండర్ కేంబెల్ అనువారు 1807, 1809 లలో ఐర్లాండు నుండి అమెరికాకు వచ్చి అచ్చట పునరుద్ధరణ ఉద్యమము కొరకు బహుగా పాటుపడిరి. "బైబిలు మాట్లాడునది మేము మాట్లాడుదుము, బైబిలు మౌనముగా నున్నచోట మేము మౌనముగా నుందుమను" గొప్ప నినాదమును వారు ప్రబోధించిరి. వాగ్వివాదముల ద్వారాను, రచనల ద్వారాను వారు పునరుద్ధరణ ఉద్యమముకొరకు పాటుపడుచు మిక్కిలి ప్రసిద్ధికెక్కిరి.

1832 ప్రారంభదినములలో పైన పేర్కొనిన ఆయా ఉద్యమములన్నియు ఒకదానికొకటి తెలియకయే ఒకేవిధమైన పునరుద్ధరణ కార్యక్రమమునకు పూనుకొనిరి. తదుపరి ఆ నాయకులందరు కలసి

"పునరుద్ధరణ ప్రతిజ్ఞ" లను కొన్ని ఆమోదయోగ్యమైన సిద్ధాంతముల నేర్పరచిరి. అవి ఈ దిగువ పేర్కొనబడినవి.

1. క్రైస్తవులందరు క్రీస్తునందు ఏకస్థులని సాక్షిచెప్పిరి (II పేతు 4:11).

2. క్రైస్తవులకు బైబిలు ఒక్కటే విశ్వాసప్రమాణ గ్రంథము గనుక మానవులు వ్రాసిన గ్రంథములను తిరస్కరింపవలె నని వారు కోరిరి.

3. దేవుని ప్రజలు లేఖనార్థమైన నామమునే ధరింపవలెను. అడ్డుగీత క్రైస్తవులుగా పిలువబడుటకు యిష్టపడక, క్రీస్తుకు ఘనత చెందునట్లుగా మనము క్రైస్తవులని మాత్రమే పిలువబడవలెనని వారు కోరిరి.

4. ప్రతి స్థానిక సంఘ స్వాతంత్ర్యము, స్వేచ్ఛలను గుర్తింప వలెనని వారు కోరిరి.

5. నూతన నిబంధన సంఘములో సభ్యులగుటకు పేర్కొన బడిన షరతులను అమలుపరచవలెను. నూతన నిబంధనలోని సంఘము ఎల్లపుడు కొనసాగింపబడే సంఘమని గ్రహించి అదేవిధమైన సంఘము లను కట్టవలెననెడి సంకల్పమును ఎత్తిచూపిరి. ఈ విధముగా ముందుకు సాగవలెనన్న బైబిలులో వ్రాయబడిన ఆదిమ సంఘము నొద్దకు తిరిగివెళ్ళుట యొక్కటే పరిష్కారమని సాక్షి చెప్పిరి.

ముగింపు :— నేడు మనము క్రైస్తవులమను నిరీక్ష మాత్రము కలిగియుండవలెను. బైబిలును ఆధారము చేసికొని మా వత్వముతో మనము మతశాఖలమధ్య ఏకత్వమునకు ప్రయాసపడవలెను మన లక్ష్యసాధనకు స్త్రీ, పురుషులందరు తమ్మునుతాము తిరిగి పర్య విమర్శ చేసికొనుచు వారియొక్క నమ్మిక, అభ్యాసములు వాక్య

నకు అనుకూలముగ నున్నవో లేవో పరిశీలించుకొనుచు "బైబిలు మాట్లాడునది మేము మాట్లాడుదము, బైబిలు మౌనముగా నున్న చోట మేము మౌనముగా నుందుమను" నమ్మకమైన నిశ్చయమును చేసికొనవలెను.

అలెగ్జాండర్ కెంబెల్, బార్టన్‌స్టోన్, జాన్‌వెస్లీ, మార్టిన్ లూథర్, జాన్‌కేల్విన్‌ల యొద్దకు తిరిగి వెళ్ళుమని మేము నిన్ను కోరుటలేదు. ఇందుకు బదులుగా నీవు క్రీస్తు నొద్దకు తిరిగి రమ్మని కోరుచున్నాము. బైబిలు నొద్దకు తిరిగి రమ్మని కోరుచున్నాము. నూతన నిబంధన క్రైస్తవ్యము నొద్దకు, ఆదిమ సంఘము నొద్దకు తిరిగి రమ్మని నిన్ను కోరుచున్నాము. అందువలన మనము మత శాఖల తత్వమును కలిగియుండము.

నేటి మతప్రపంచమునకు ఇదే ఏకైక ఐక్యసాధన, నిరీక్షణయై యున్నది. ఇదే ఇంతకుమునుపు పనిచేసినది. ఇకమీదటగూడ పని చేయగలదు. మన ప్రభువైన యేసుక్రీస్తు నియమించిన పురాతన మార్గములలో విశ్వాసముగా నడుచుట నేటి మన అందరి కర్తవ్యము నిరీక్షణయైయున్నవి. మొదటి శతాబ్దములో వారివలె మనము ఉన్నచో నేటి 20వ శతాబ్దములోగూడ అట్టి "క్రైస్తవులుగా" మనము పిలువబడుదుము. మనము ముందుకు సాగవలెనన్న వెనుకకు వెళ్ళవలెను. గనుక "నీ వెందుకు కేవలము క్రైస్తవునిగా నుండ" లేవు ?

ఈ వ్యాసము బైబిల్ టీచర్ నుండి సంగ్రహింపబడినది

బి. వి. కుమార్

తిమ్మాపురం

# ఆకాశము క్రింద క్రీస్తు జన్మదినం

భూమి మీద మరియు ద్వారానే క్రీస్తు జననము ప్రారంభము కాలేదని దేవోక్తులు బోధించుచున్నవి. ఆయన జీవితకాలమునకు ఆదియైనను అంతమైనను లేనివాడై (హెబ్రీ 7:1-3), తండ్రి యొద్ద మహిమ ననుభవించుచు (యోహాను 17:5), దైవస్వరూపముకల్గి దేవునితో సమానముగా నుండి (ఫిలిప్పీ 2:5) మొదటివాడును కడపటివాడునై యుండెను (ప్రకటన 1:18).

లేఖనము లిట్లుండగ ప్రభువుని ప్రతిసంవత్సరము పసిబాలునిగా జేసి క్రిస్మస్ పండుగ నాచరించుట ఎంత విచారకరమైనదో! సృష్టికి ముందే దైవసంకల్పమందు క్రీస్తు వధింపబడిన గొఱ్ఱెపిల్లగా నిశ్చయింపబడెను (I పేతురు 1:18). అందువలన రక్తమాంసములలో ప్రభువు పాలివాడై (హెబ్రీ 2:14-15). ఆది యందు స్త్రీ సంతానములో వాగ్దానము చేయబడెను (ఆది. కా. 3:15). ఆ స్త్రీ ఎవరో చెప్పబడలేదు గాని, ఆహాజు రాజు కాలములో ప్రవక్తయైన యెషయాద్వారా ఆ స్త్రీ కన్యకయని, కన్యక గర్భవతియై కుమారుని కనునని చెప్పబడెను (యెషయా 7:14).

అప్పటిలో కన్యక పేరుగాని ఊరుగాని తెలుపబడలేదు, అయితే రాజైన హిజ్కియా దినములలో మీకా ప్రవక్త కన్యక ద్వారా జన్మించు దేవుని కుమారుడు యూదయులోని బెత్లెహేమను గ్రామము నుండి వచ్చునని ప్రవచించెను (మీకా 5 : 2). కాలము సంపూర్ణమైనప్పుడు జరుగవలసిన ఏర్పాటునుబట్టి (గలతీ 4:4) కైసరు ఔగుస్తు కాలములో రాజైన హేరోదు దినములందు మరియ యను స్త్రీ యందు యేసు జన్మించెను. (లూకా 2:1-20, మత్తయి 2:1) జ్ఞానులు వచ్చి ఆయనను పూజించి కానుకలు యిచ్చిరి. గొల్లలు

సంతోషించిరి, పరలోక దూతగణములు స్తోత్రించిరి. (మత్తయి 2:10-11; లూకా 2:11-14).

అనాదికాలము మొదలుకొని ప్రభువు శరీరధారియగువరకు క్రీస్తు జీవిత చరిత్రను వ్రాయించిన పరిశుద్ధాత్ముడు ప్రభువు జన్మదినపు తేదీని మరచిపోయెనా ? లేక రచయితలు వదలిపెట్టిరా ? అట్లనరాదు, ఎందుకంటే రహస్యములు మన దేవునికే చెందును (ద్వితీ 29:29).

దేవుడే పస్కాను, పర్ణశాలల వారముల పండుగలను ఇశ్రాయేలీయులు చేయుటకు కాలము నియమము పద్ధతి ఆచరించవలసిన విధానమును తెలిపెను. అయితే వారు నీతిన్యాయములను విడచి ఆచారముగా చేసినందువలన యరోబాము దినాల్లో ఆమోసుద్వారా ఆనాడే ఆ పండుగలను తృణీకరించెను (ఆమోసు 5:21).

దేవుడు కోరుకొనిన పండుగలకే తృణీకరణ జరిగినప్పుడు ఆరవ శతాబ్దమందు ఉద్భవించి ఆజ్ఞాపింపని క్రిస్మస్‌నుగూర్చి ఏమగును? క్రిస్మస్ దేవుని చిత్తము కాదనియు అది మానవ కల్పితపద్ధతియే అనియు తెలియు చున్నది (మత్తయి 15:9). ఆది క్రైస్తవులును అపొస్తలులును ఈ పండుగను ఆచరించినట్లుగా ఆధారములులేవు. గనుక లేఖనముల యందు వ్రాసియున్న సంగతులు అతిక్రమింపకూడదని పౌలుచే హెచ్చరింపబడితిమి (I కొరింథీ 4 : 6).

G. ప్రకాశం, క్రీస్తుసంఘం, మద్రాసు-12.

# లేఖనములలో క్రీస్తు జననము యొక్క ప్రాముఖ్యత

బైబిలులో క్రీస్తు జననమునకు సంబంధించిన సంఘటనలు పరిశీలింతము.

1. క్రీస్తు జననమునకు పూర్వము, ఆయన జన్మను గూర్చిన ప్రవచనములు :

    ఎ. యెషయా 7:14; మీకా 5:2; మత్తయి 2:1-6; 1:18-23.

    బి. మరియకు తెలియపర్చబడుట, లూకా 1:26-28.

    సి. ఎలీసబెతునకు తెలియపర్చబడుట, లూకా 1:39-45.

    డి. మరియ పాడిన స్తుతి గీతము, లూకా 1 : 46-56.

    ఇ. యోసేపునకు తెలియపర్చబడుట, మత్తయి 1 : 18-25, లూకా 2 : 1-7 జననం.

2. క్రీస్తు జన్మానంతరము :

    ఎ. గొర్రెల కాపరులకు దూతలు ప్రత్యక్షమగుట. లూకా 2 : 8 - 14.

    బి. కాపరులు యేసుని సందర్శించుట. లూకా 2 : 15 - 20.

    సి. జ్ఞానుల సందర్శనం. మత్తయి 2 : 1 - 12.

    డి. క్రీస్తు దేవాలయమునకు కొనిపోబడుట. లూకా 2:21-29.

    ఇ. ఐగుప్తునకు (రహస్యముగా) కొనిపోబడుట. మత్తయి 2 : 8 - 18.

    ఎఫ్. ఐగుప్తు నుండి తిరిగి వచ్చుట. మత్తయి 2 : 10 - 23.

3. క్రీస్తు జన్మ యొక్క విశిష్టత :

    A. ఆయన మానవ అవతారమును నిరూపించుట.

    ఆయన మనతో ఉన్న దేవుడు. మత్తయి 1 : 23 ఇమ్మానుయేలు.

    వాక్యమై యున్న దేవుడు. యోహాను 1 : 14. శరీరధారి

కన్యకు జన్మించి దేవుని కుమారుడనబడెను. రోమా 1:3-4

B. ఆయన అవతారము దైవత్వమును ప్రచురము చేయుచున్నది.

మరియుకు పుట్టిన శిశువు దేవుని కుమారుడనబడును. లూకా 1:35.

దేవుడు తన కుమారుని పంపెను, ఆయన స్త్రీ యందు పుట్టెను. గలతీ 4:4-5.

ఈ దైవము "వాక్యమై" శరీర ధారియాయెను. యోహాను 1:1-2.

C. ఆయన మానవ అవతారము రక్షణకర్తగా నుండుటకు సాధ్యపరచెను.

పాపులను రక్షించుటకు క్రీస్తు యేసు ఈ లోకమునకు వచ్చెను. 1 తిమో 1:15.

రక్షణ కర్తవ్యము ఆయన జన్మద్వారా వక్కాణింపబడెను. మత్తయి 1:18-21.

క్రీస్తు జన్మించినపుడు రక్షకుడుగా ప్రకటింపబడెను. లూకా 2:11.

4. ఆయన అవతారము లోకమునకు మహా సంతోషమును తెచ్చెను:

ఎ. ప్రజలందరికి కలుగబోవు మహా సంతోషకరమైన సువర్తమానమును దేవదూతలు ప్రకటించారు. లూకా 2:10.

బి. ఆయనను పూజించి కొనియాడారు. లూకా 2:13-14.

సి. క్రీస్తుద్వారా రక్షింపబడినవారు సంతోషించుదురు.

5. క్రీస్తు ఎందులకు జన్మించెను ?

1) దేవునిని లోకమునకు బయలుపరచుటకు, ఆయన దేవ స్వభావమును బయలుపరచుటకును.

ఎ. దేవుడు అత్యంత పరిశుద్ధుడు, పాపమును పరిహరిం వాడు.

బి. దేవుడు యథార్థవంతుడు, పాపమును శిక్షించువాడు.

సి. దేవుడు కనికరముకలిగినవాడు పాపములను మన్నిం వాడు. అపొ.కా. 3 : 19

డి. దేవుడు ప్రేమకలవాడు. పాపియెడల దయాదా సంపూర్ణుడు. లేవీ 19 : 2; నిర్గమ 23 : 7; 22 : యోహాను 3 : 16; 8 : 4-11.

2) దేవుని చిత్తమును బయలుపరచుటకును క్రీస్తు వచ్చెను.

ఎ. మానవుని రక్షించుటకు దేవుని చిత్తము. యోహా 8 : 31-32.

బి. సువార్త రక్షణ కలుగజేయుటకు దేవుని శక్తి యున్నది. రోమా 1 : 16.

3) లోకమును పాపము నుండి రక్షించుటకు; మత్తయి 1 : 2 9:10-13; లూకా 9:56, యోహాను 10:10, లూకా 19:1 యోహాను 12:47, I తిమో 1:15.

6. క్రీస్తు లోకమునకు ఎట్లు రక్షణకర్త అయ్యెను ?

1) పాపమునకు ప్రాయశ్చిత్తము చేయుటద్వారా. హె 2:5-10, మత్తయి 20:28.

2) రక్షణకరమైన సువార్త అనుగ్రహించుటద్వారా, మార్కు 16:15-16.

3) విశ్వాసము విధేయత కోరుటద్వారా. యోహాను 3:16, రోమా 6:17.

7. క్రీస్తు మరణమును జయించుటకు వచ్చెను.

ఎ. మరణమును ఎందుకు జయించవలెను? మరణము మనుష్యులను తన పిడికిలిలో ఉంచుకొనియున్నందుననే! హెబ్రీ 2:14-16.

బి. మరణము నేలాగు జయించెను? పునరుత్థానముద్వారా. 1 కొరింథి 15:20-26; 15:50-57; యోహాను 14:19.

8. మనకు ప్రధాన యాజకునిగా ఉండునట్లు యోగ్యత పొందుటకు. హెబ్రీ 2:17-18, 4:15-16.

ఎ. ప్రధాన యాజకునిగా క్రీస్తు మన పక్షమున విజ్ఞాపనము చేయుచున్నాడు. రోమా 8:34, హెబ్రీ 7:25, 9:24.

బి. ప్రధాన యాజకునిగా క్రీస్తు మనతో సహానుభవము కలవాడు. హెబ్రీ 4:15, 2:17.

9. పరిపూర్ణమైన ఆదర్శముగా ఉండుట - క్రీస్తు మనకు ఒక ఆదర్శమైన మాదిరి ఉంచియున్నాడు. యోహాను 13:15, 1 పేతురు 2:21.

మనము క్రీస్తును అనుసరించి నడుచుకొనవలెను. 1 కొరింథి 11:1; 1 పేతురు 2:21.

10. క్రీస్తు సువార్తకు తగినట్లుగా ప్రవర్తింపవలెను, ఫిలిప్పీ 1:28. క్రైస్తవుడు చేయవలసిన విధులేవి? మత్తయి 28:19-20. సువార్తను ప్రకటించుట, ప్రకటించువారికి తోడ్పడుట క్రైస్తవుల కివ్వబడిన ప్రభువు హెచ్చరికయైయున్నది.

— సామ్యుల్ జాన్ మేడిది, క్రీస్తుసంఘము, కొణితివాడ.

## గమనిక

ఈ దిగువ నుదహరించిన పుస్తకములు మావద్ద లభించుచున్నవి.

1. నేనేల క్రీస్తు సంఘ సభ్యుడనైతిని — రూ. 2.50
2. అపొస్తలుల కార్యములు-వ్యాఖ్యానము — 1.00
3. ప్రకటన గ్రంథ వ్యాఖ్యానము — 1.00

ఈ పుస్తకాలను విడిగా గాని, అన్నింటిని గాని వాటి మూల్యముకు పోస్టేజి స్టాంపులు పంపి వెంటనే పొందండి.


SATYAVANI
P.O. Box No. 80
KAKINADA-533 001



Regd. No. H/KD-45/KD.H.O.



From
SATYAWAKKU
P.O. Box. 80
KAKINADA-533 001


No.

To

..............................

..............................

..............................

..............................